క్లుప్తంగా

నేడు ఉప ముఖ్యమంత్రి పర్యటన

వెదురుకుప్పం: మండలంలోని పచ్చికాపల్లంలో ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి బుధ వారం పర్యటిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పద్మనాభ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. పచ్చికాపల్లం గ్రామ సచివాలయ పరిధిలోని పెద్దపోటుచేను, నక్క లాంపల్లె, చిన్నపోటుచేను, గుట్టమీద హరిజన వాడ గ్రామాల్లో నిర్వహించే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథ కాల లబ్ధితో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుంటారని తెలిపారు.

ఆర్చి నిర్మాణానికి విరాళం


విరాళం అందిస్తున్న దాతలు

పుత్తూరు రూరల్: పుత్తూరు గ్రామదేవత ఆరే టమ్మ ఆలయ ఆర్చి నిర్మాణానికి పట్టణానికి చెందిన దామోదరం, రాకేష్ జైన్, అయ్యప్ప, గోపి రూ.50 వేలు నగదును విరాళంగా ఇచ్చారు. మంగళవారం ఆలయ ఆవరణలో ఆలయ కమిటీ చైర్మన్ మనోహర్‌రెడ్డికి నగదు మొత్తాన్ని అందజేశారు. మున్సిపల్ చైర్మన్ హరి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రసాయన శాస్త్రం సదస్సుకు విద్యార్థుల ఎంపిక


రసాయన శాస్త్ర సదస్సుకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

విజయపురం (నగరి) : తిరుపతి ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ కేంద్రంలో ఈ నెల 28 నుంచి 30 వరకు జరిగే రసాయన శాస్త్రం సదస్సుకు శ్రీహరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి విద్యార్థులు కేశవవర్మ, పాండునాదయ్య, భాను, భావనప్రియ ఎంపికైనట్లు హెచ్‌ఎం సోమశేఖర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలి పారు. రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ (యూకే) సంస్థ నుంచి ఆహ్వానం అందిందన్నారు. విద్యార్థుల ఎంపిక పట్ల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

ఆరేటమ్మకు పొంగళ్లు


పొంగళ్లను ఊరేగింపుగా తీసుకెళ్తున్న మహిళలు

పుత్తూరు రూరల్: గ్రామదేవత ఆరేటమ్మకు పుత్తూరు దళితవాడ గ్రామస్తులు మంగళ వారం పెద్దఎత్తున పొంగళ్లు పెట్టారు. పుత్తూరు గంగజాతరకు ముందుగా గ్రామ దేవతకు పొంగళ్లు పెట్టడం గ్రామస్తుల ఆనవాయితీ. దళితవాడకు చెందిన మహిళలు ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అభిషే పూజలు నిర్వహించారు. కార్యక్రమాన్ని మున్సి పల్ చైర్మన్ ఏ.హరి, ఆలయ కమిటీ చైర్మన్ కె.మనోహర్‌రెడ్డి పర్యవేక్షించారు.

మధుర మీనాక్షిగా నేత్రదేవత


మీనాక్షి అలంకరణలో దేశమ్మ దేవత

నగరి : ఆడి పూజల్లో భాగంగా నేత్రదేవత దేశ మ్మను మధురమీనాక్షిగా అలంకరించారు. ఆడి మంగళవారం అమ్మవారికి ప్రత్యేకం కావడం తో ఆలయం భక్తులతో కిక్కిరిసింది. ఆలయా నికి విచ్చేసిన భక్తులు పొంగళ్లు పెట్టి అమ్మవా రికి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం ముం దున్న అమ్మవారి పాదుకల వద్ద పొంగళ్లు ఉం చి పూజలు చేశారు. భక్తులు అమ్మవారి దర్శనం చేసుకుని తీర్థం కళ్లలో చల్లుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ వేణుబాబు, ఈఓ ముని కృష్ణయ్య, ధర్మకర్తలు ఏర్పాట్లను పర్యవేక్షిం చారు. ఆలయ కమిటీ మాజీ చైర్మన్, కౌన్సిలర్ దయానిధి ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు పాల్గొన్నారు.

సుబ్రమణ్యస్వామికి ప్రత్యేక పూజలు


ప్రత్యేక అలంకరణలో సుబ్రమణ్య స్వామి

కార్వేటినగరం: స్కంధ పుష్కరిణీ సమీపంలో కుమార గిరిపై వెలసి ఉన్న వళ్లీ, దేవసేన సమేత శ్రీ సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. స్వామివారిని వేకువజామున సుప్రభాత సేవతో మేల్కొలిపి అర్చనలు, అభి షేకాలు నిర్వహించారు. అనంతరం వళ్లీదేవ సేన సమేత శ్రీసుబ్రమణ్యస్వామి వారిని పట్టు వస్త్ర, సుగంధ భరిత పుష్పమాలికలు, విశేష ఆభరణాలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆలయ అధ్యక్షుడు కేశవ రెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

భయపడుతున్నాయ్!

- మునురుకు కూలుతున్న పాత భవనాలు
- భవన యజమానులకు నోటీసులు జారీ చేసిన మున్సిపల్ అధికారులు
- ప్రమాదాల నివారణే ధ్యేయం
- మున్సిపల్ కమిషనర్ కేఎల్ఎన్‌రెడ్డి


123 ఏళ్ల నాటి ప్రభుత్వ ఆస్పత్రి భవనం


కూలడానికి సిద్ధంగా ఉన్న పాత తహసీల్దార్ భవనం


పాత తిరుపతి రోడ్డులోని పాడుబడిన భవనం

పుత్తూరు రూరల్: పుత్తూరు పట్టణంలో పలు పురాతన భవనాలు ప్రమాద ఘంటికలు మోగి స్తున్నాయి. గతేడాది వర్షాలు, వరదల సమయం లో పురాతన భవనాలు కూలి ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ఈ సమయంలో మున్సిపల్ అధి కారులు పురాతన భవనాలను గుర్తించి వాటిని తొలగించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అయితే అది పూర్తిస్థాయిలో జరగలేదు. గతేడాది వర్షాలకు స్థానిక కార్వేటినగరం రోడ్డులోని పురా తన మండపం కూలిపోయింది. ఆ సమయంలో మండపం లోపల ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. ఈఏడు వర్షాకాలం ప్రారం భం కావడంతో పురాతన భవనాల ద్వారా ప్రమాదం పొంచి ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో పుత్తూరు పట్టణంలోని పురాతన భవనాలను గుర్తించి వాటి యజమానులకు మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేశారు. పట్టణంలో అత్యంత పురాతన భవనం ప్రభుత్వ ఆస్పత్రి. 1900లో ఈ భవన నిర్మాణం జరిగింది. ప్రస్తుతం ఈ భవనం దుస్థితికి చేరింది. ప్రతి రోజూ వందల సంఖ్యలో రోగులు ఆస్పత్రికి వస్తుంటారు. అయితే ఆస్పత్రి ఆవరణలోని నూతన భవనాలతో పాటు ఈ పురాతన భవనం లో ప్రస్తుతం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో హోమియో వైద్య సేవలందిస్తున్నారు. ఎప్పుడు ఎలాంటి ప్రమాదం ముంచుకొస్తుందోనని రోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే బ్రిటీష్ పాలకుల హయాంలో నిర్మితమైన తహసీల్దారు కార్యాలయం సైతం శిథిలావ స్థకు చేరింది. నూతన భవనం లో అధికారులు విధులు నిర్వ హిస్తున్నా, పాత భవనంలోనే ఏళ్ల నాటి రికార్డులు వేల సం ఖ్యలో ఉన్నాయి. వీటిని కొత్త భవనంలోకి తరలించి పాత భవనాన్ని తొలగించాల్సి ఉం ది. ఈ రెండు భవనాలతో పాటు పట్టణంలో మొత్తం 79 పురాతన భవనాలను గుర్తిం చిన మున్సిపల్ అధికారులు స్వచ్ఛందంగా తొలగించాలని ఆయా భవన యజ మానులకు నోటీసులు జారీ చేశారు. దీనిపై 9 భవనాల యజమానులు మాత్రం స్పం దించి భవనాలను తొలగిం చారు. ఇంకా 70 భవనాలు అలాగే ఉన్నాయి. నోటీసుల జారీతో తమ పని పూర్తయిందనే ఉదా సీనత వహించకుండా మున్సిపల్ అధికారులు సైతం భవనాల తొలగింపునకు తగిన చర్యలు చేపట్టాల్సి ఉంది.

పుత్తూరు పట్టణంలో శిథిలావస్థకు చేరిన భవనాల వివరాలు

సచివాలయం పేరు	మొత్తం భవనాలు	తొలగించినవి	వినియోగంలో ఉన్నవి	ఖాళీగా ఉన్నవి
పల్లూరు	2	0	0	2
రాచపాళెం	1	0	1	0
ఎస్ఎస్ కాలనీ	8	0	4	4
దాసరిగుంట	12	2	3	7
గోవిందపాళెం	10	2	2	6
నందిమంగళం	3	1	1	1
ఎన్‌జీఓ కాలనీ	7	1	4	2
అంబేద్కర్ సర్కిల్	8	2	6	0
లక్ష్మీనగర్ కాలని	7	4	1	2
ఆర్టీసీ కాలని	11	0	6	5
కల్యాణపురం	1	0	1	0
ఆరేటమ్మ కాలనీ	4	0	2	2
పిళ్లారిపట్టు	6	0	3	3
మొత్తం	79	9	34	36

స్వచ్ఛందంగా తొలగించండి..



అందరి క్షేమం కోరే పురాతన భ వనాల తొలగింపు కార్యక్రమాని కి శ్రీకారం చుట్టాం. పుత్తూరు ప ట్టణంలో 79 పురాతన భవ నాలను గుర్తించి నోటీసులు జారీ చేశాం. ఇందు లో 9 మంది మాత్రమే స్వచ్ఛందంగా భవనాల ను తొలగించారు. మిగిలిన వారు సైతం భవనా లను స్వచ్ఛందంగా తొలగించాలి. నిర్ణీత సమ యంలో తొలగించకపోతే చట్టరీత్యా చర్యలు తీ సుకోవడం జరుగుతుంది. ఏదైనా ప్రజలు శ్రేయ స్సు కోరే ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. ఇం దుకు ప్రజలు పూర్తి సహకారం అందించాలి.
– కేఎల్ఎన్‌రెడ్డి, కమిషనర్, పుత్తూరు మున్సిపాలిటీ

ప్రజల పాలిట ఆపద్బాంధవుడు సీఎం జగన్

- అడగకనే అన్ని పథకాలు ఇస్తున్నాడు
- సీఎంగా జగనన్న ఉంటే చాలంటున్న ప్రజలు
- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి


పథకాల లబ్ధిపై మహిళను అడిగి తెలుసుకుంటున్న ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

వెదురుకుప్పం: ''లేవలేని స్థితిలో ఉన్న నాకు పిం ఛను అందిస్తూ సీఎం జగన్ నా పెద్దకొడుకులా చూసుకుంటున్నాడు.. ఆయన సాయం మరువలే ను.. అని వృద్ధురాలు రాజమ్మ.. సంక్షేమ పథకాలతో మా కుటుంబాన్ని ఆదుకుంటున్నాడు.. మా పాలిట సీఎం జగనన్న ఆపద్బాంధవుడు అని వెంకటేశ్ కుటుంబ సభ్యులు.. నా బిడ్డ జగనయ్య ఉన్నంతవ రకు నాకు ఏమి ఇబ్బంది ఉండదు'' అని మహిళా లబ్ధిదారురాలు నాగభూషణమ్మతో పాటు పలువురు లబ్ధిదారులు ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి ఎదుట ఆనందం వ్యక్తం చేశారు. మంగళవారం అయన మండలంలోని పచ్చికాపల్లం గ్రామ సచివా లయ పరిధిలోని ఎర్రగుంటపల్లె, ఎస్టీ కాలనీ, కోణం గిపల్లె, బొమ్మన్‌దొడ్ల, గొల్లపల్లి, పచ్చికాపల్లం, దాస రికాలనీ, రెడ్డిరెడ్డి కాలనీ, టీచర్స్ కాలనీల్లో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి గడప వద్దకే వెళ్లి ప్రభుత్వ పథకాల లబ్ధి, ప్రజాసమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పథకాలు అందాలన్నదే సీఎం జగనన్న అభిమతమన్నారు. ఇంటి స్థలాలు లేని వారిని గుర్తించి వెంటనే స్థలాలు మంజూరు చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లు వేయాలని పం చాయతీ రాజ్ శాఖ డీఈ దయాసాగర్‌రెడ్డికి సూచిం చారు. విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని ఆ శాఖ ఏడీఏ నాగరాజును ఆదేశించారు. పక్కా గృ హనిర్మాణాల్లో పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లిం చాలని హౌసింగ్ డీఎంను ఫోన్ ద్వారా కోరారు.

అడుగడుగునా బ్రహ్మరథం..

ఒక పక్క జోరు వర్షం పడుతున్నా డిప్యూటీ సీఎం నారాయణస్వామి మాత్రం ప్రజలకు వద్దకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయనకు కోణంగిపల్లె, బొమ్మ న్‌దొడ్ల గ్రామాల్లో మహిళలు మంగళహారతులు, కర్పూర నీరాజనాలతో ఘనస్వాగతం పలికారు. బొ మ్మన్‌దొడ్లలో మంత్రిని గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగరాణి, ఎంపీడీఓ సుధాక రరావు, మండల అధ్యక్షుడు పద్మనాభరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బండి గోవర్ధన్‌రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్య దర్శి బండి హేమసుందర్‌రెడ్డి, బీసీ సెల్‌రాష్ట్ర సం యుక్త కార్యదర్శి బట్టే సుబ్రమణ్యం, పారిశ్రామిక వేత్త రాజశేఖర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ మునస్వామి, యువత మండల అధ్యక్షుడు బి.నరేష్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు అత్తూరు సురేష్‌రెడ్డి, రాజెమ్మ, గోవిందరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ లోకనాథరెడ్డి, పంచాయతీ కనీ ్వనర్ చంద్రారెడ్డి, ఎంపీటీసీలు పుష్ప, మునిచం ద్రారెడ్డి, భాస్కర్, గుణశేఖర్, కో–ఆప్షన్ సభ్యుడు వెంకటేశ్, సర్పంచ్‌లు కుమారి, గోవిందయ్య, సింగి ల్‌విండో మాజీ డైరెక్టర్ భీమశంకర్‌రెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యులు గురవారెడ్డి, మునిరత్నం రెడ్డి, రోశి రెడ్డి, గోపాల్, సామాజిక కార్యకర్త రోశయ్య, నాయకులు ఈశ్వరరెడ్డి, మునిరత్నం రెడ్డి, బాల య్య, భూపాలయ్య, రాజవేలు, సుమతి, శంకర్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

కరుమారి నిమ్మాళి అమ్మవారికి పూజలు


ప్రత్యేక అలంకరణలో శ్రీకరుమారి నిమ్మాళి అమ్మవారు

గంగాధరనెల్లూరు: మండలంలోని వీరకనెల్లూరు గ్రామంలో వెలసిన శ్రీకరుమారి నిమ్మాళి అమ్మవారి ఆలయంలో మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవా రిని సుప్రభాత సేవతో మేల్కొలిపి 105 బిందెలతో కూడిన పవిత్ర జలంతో అభిషేకించారు. అనం తరం వేద పండితులు వేద మంత్రాలతో గణపతి హోమం, సువర్ణహోమం, శాంతి హోమం, చండీ హోమాలు నిర్వహించారు. అలాగే గ్రామ ప్రజలు సాయంత్రం ఆలయ ఆవరణలో పొంగళ్లు వండి, పిండిదీపాలతో అమ్మవారికి నైవేద్యం సమర్పిం చారు. రాత్రి అమ్మవారిని పట్టువస్త్ర, సుగంధ భరిత పుష్పమాలికలు, విశేష ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక వాహనంపై ప్రతిష్ఠించి మం గళ వాయిద్యాలు, బాణసంచాలు పేల్చుతూ అంగ రంగ వైభవంగా ఊరేగించారు. ఈ సందర్భంగా అమ్మవారికి కర్పూర హారతులు పట్టి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, యువకులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఏర్పాట్లు చేపట్టారు.

అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా ?


మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాలప్ప, నాయకులు

శ్రీరంగరాజపురం : ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనపై, గంగాధరనెల్లూరు నియోజకవర్గ అభివృద్ధిపైనా టీడీపీ నాయకులు బహిరంగ చర్చకు సిద్ధమా ? అని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్య దర్శి కాలప్ప సవాల్ విసిరారు. మంగళవారం మం డలకేంద్రం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఆ పార్టీ నాకయులు అభివృద్ధిని విస్మరించి సొంత ప్రయోజనలు చూసుకున్నారే తప్పా ఏనాడైనా నియోజకవర్గం గురించి పట్టించుకున్నారా ? అని ప్రశ్నించారు. వైఎస్సార్‌సీపీ పాలనలో ఎన్నడూ లేని విధంగా రోడ్లు లేని గ్రామాలకు రోడ్డు సౌకర్యం, ప్రజలకు మెరుగైన పాలన అందించడానికి గ్రామా సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, డిజిటల్ లైబ్రరీ, రూ.192 కోట్లతో ఎన్‌టీఆర్ జలాశయం పనులు, అటవీ శాఖ అనుమ తులు పొంది రోడ్డు నిర్మాణం, నియోజకవర్గానికి సుమారు 78 ఆలయాలు మంజూరు, పురాతన ఆల యాల పునర్నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ఘనత డిప్యూటీ సీఎం నారాయణస్వా మిదే అన్నారు. నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభి వృద్ధి చెందుతుంటే జీర్ణించుకోలేని టీడీపీ, జనసేన నాయకులు విషప్రచారం చేయడం సిగ్గుమాలిన చర్య అని ఆరోపించారు. టీడీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ థామస్‌కు ప్రజాసేవ ఇప్పుడు గుర్తుకు వచ్చిందా ? అని ప్రశ్నించారు. దళితులంతా ఐక్యంగా ఉండి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించాల న్నారు. కార్యక్రమంలో జనార్దన్, శేఖర్, జయరాజ్, భూపతి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాపై సమీక్ష


రాజకీయ పార్టీల నాయకులతో చర్చిస్తున్న ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి గంగాభవాని

గంగాధరనెల్లూరు: పారదర్శకమైన ఓటరు జాబితా రూపకల్పనకు అందరూ సహకరిం చాలని ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి గం గాభవాని అన్నారు. మంగళవారం ఆయన తహసీల్దార్ కార్యాలయంలో అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ బీఎల్‌ఓలు ప్రతి ఇంటికి వెళ్లి కోఆర్డినేటర్ అయిన తరువాత ఓటర్ పరిశీలన పూర్తి చేయా లన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో బీఎల్‌ఓతో పాటు ప్రతి రాజకీపార్టీకి చెందిన బీఎల్‌ఏ ఉం టారన్నారు. కొత్త ఓటు నమోదుకు ఫారం– 6, తొలగించడానికి ఫారం–7, మార్పులు, చేర్పు లకు ఫారం–8ను వినియోగించాలని సూచిం చారు. అలాగే ప్రముఖ రాజకీయ నాయకులతో ఓటరు నమోదుపై క్షుణ్ణంగా చర్చించడం జరి గిందన్నారు. తహసీల్దార్ విజయకృష్ణ, పలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు శిక్షణ

నగరి : నగరి, నింద్ర, విజయపురం మండలా లకు చెందిన ఉపాధ్యాయులకు మండలంలోని ఎం.కొత్తూరు సీఆర్సీ, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగుభాషపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంఈఓ శ్రీదేవి సందర్శించారు. తెలుగు భాషకు సంబం ధించి ఇస్తున్న శిక్షణను పూర్తిగా అవగతం చేసు కోవాలన్నారు. ఆర్పీలు, టీచర్లు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికీ సంక్షేమ లబ్ధి


లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న మంత్రి రోజా

- పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా

పుత్తూరు రూరల్: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి సంక్షేమం–ప్రతి గ్రామంలో అభివృద్ధి జరుగుతోందని పర్యాటక, సాంస్కృతిక, యువ జన, క్రీడా శాఖ మంత్రి ఆర్‌కే రోజా తెలిపారు. మంగళవారం వడమాలపేట మండలం పత్తిపుత్తూ రులో జగనన్న సురక్ష శిబిరంలో మంత్రి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాల యం, వలంటీర్ వ్యవస్థలను తీసుకొచ్చి అవినీతి రహిత పాలన అందిస్తున్నారని చెప్పారు. జగనన్న సీఎం కావడం ఏపీ రాష్ట్ర ప్రజల అదృష్టమన్నారు. పత్తిపుత్తూరు సచివాలయ పరిధిలో సంక్షేమం, అభి వృద్ధి పనులకు రూ.10.17 కోట్లు వ్యయం చేసినట్లు తెలిపారు. అనంతరం 782 మందికి వివిధ సర్టిఫి కెట్లు పంపిణీ చేశారు. సంక్షేమం, అభివృద్ధి రెండిం టిని సమపాలల్లో అందిస్తున్న జగనన్నను మరోసారి సీఎంను చేసుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. జగనన్న సైనికురాలినైన తనను నగరి ఎమ్మెల్యేగా మూడోసారి గెలిపిం చాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుబ్ర మణ్యం, ఎంపీడీఓ భానుమూర్తి, ఎంపీపీ విజయ లక్ష్మీ, నాయకులు కరుణాకర్ చౌదరి, సురేష్‌రాజు, నందయ్య, శేఖర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపరిష్కారానికే జగనన్న సురక్ష


పుత్తూరులో సర్టిఫికెట్లు అందుకున్న లబ్ధిదారులతో రామ్‌ప్రసాద్‌రెడ్డి

పుత్తూరు రూరల్: ప్రజల వద్దకే వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరిస్తున్న పథకమే జగనన్న సురక్ష పథకమని వైఎస్సార్‌సీపీ నేత వై.రామ్‌ప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం పుత్తూరు రూరల్ మం డలం కృష్ణసముద్రం, రామసముద్రం సచివాలయ పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్ష శిబిరంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కృష్ణస ముద్రం సచివాలయ పరిధిలోని 434 మంది లబ్ధి దారులకు వివిధ రకాల సర్టిఫికెట్లను పంపిణీ చేశా రు. కార్యక్రమంలో తహసీల్దార్ పరమేశ్వరస్వామి, ఎం పీడీఓ ఇందిర, ఎంపీపీ మునివేలు, సర్పంచులు కు మార్, దయా, ఎంపీటీసీ అరుణ, కన్వీనర్లు దినేష్‌యా దవ్, పురుషోత్తం, జ్ఞానసెల్వకుమార్, మార్కెట్ కమి టీ చైర్మన్ భాస్కర్‌యాదవ్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికే జగనన్న సురక్ష

కార్వేటినగరం: మండల పరిధిలోని ఎంఎం విలాసం , ఆర్కేవీబీ పేట సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాలను పంచాయతీ సర్పంచ్‌లు పవన్‌కు మార్, జ్యోతి, దివ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, ప్రత్యేక అధికారి త్రిశూల్‌తో కలిసి సుమారు 572 మందికి వివిధ ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. తహసీల్దార్ రవికుమార్‌రాజు, ఎంపీడీఓ మోహన్‌మురళి, ఈవీపీ ఆర్డీ లక్ష్మీపతి, ఎంపీటీసీ దేశమ్మ, నాయకులు ధనుం జయవర్మ, దొరస్వామి, పాల్గొన్నారు.

లబ్ధి చేకూర్చడానికే జగనన్న సురక్ష

గంగాధరనెల్లూరు: ప్రజలకు సంక్షేమ పథకాల లబ్ధి చేకూర్చేందుకే జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు ఎంపీడీఓ శ్రీదేవి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వేపంజేరి, విజం గ్రామ సచివా లయాల్లో సర్పంచ్‌లు వాసుదేవరెడ్డి, రామక్క ఆధ్వ ర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిం చారు. నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఎస్‌ఐ సురేష్ సేవలు ఎనలేనివి


బదిలీ అయిన ఎస్‌ఐ సురేష్‌ను సన్మానిస్తున్న డీఎస్పీ రవికుమార్, సీఐ చంద్రశేఖర్

పాలసముద్రం : మండలంలో ఎస్‌ఐ సురేష్ అం దించిన సేవలు ఎనలేనివని నగరి డీఎస్పీ రవికు మార్, సీఐ చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ సురేష్ బదిలీ అయిన సందర్భంగా సన్మాన కార్యక్రమం నిర్వ హించారు. కార్యక్రమానికి విచ్చేసిన డీఎస్పీ రవికు మార్ మాట్లాడుతూ ఎస్‌ఐ సురేష్ నాటుసారా నిర్మూలనకు ప్రత్యేక కృషి చేశారని తెలిపారు. ప్రజ లకు అందించిన సేవలను కొనియాడారు. అనం తరం పూలమాలలు వేసి దుశ్శాలువాలతో ఆయనను సన్మానించారు. అనంతరం శ్రీరంగరా జుపురంలో పని చేస్తున్న కానిస్టేబుల్ ఆనంద బాబు కిడ్నీ సమస్యతో ఆస్పత్రిలో చికిత్స పొందు తున్నాడు. ఆస్పత్రి ఖర్చుల కోసం స్టేషన్ సిబ్బంది కలసి రూ.1.95 లక్షలు ఆనంద్‌బాబు భార్యకు డీఎస్పీ రవికుమార్, సీఐ చంద్రశేఖర్ చేతుల మీదుగా ఆర్థికసాయం అందించారు. కార్యక్రమం లో పాలసముద్రం ఎస్‌ఐ ప్రసాద్, ఎస్ఆర్‌పురం ఎస్‌ఐ షెక్షావలి, కార్వేటినగరం ఎస్‌ఐ దస్తగిరి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆధునికతకు అనుగుణంగా నైపుణ్యం సాధించాలి

- నారాయణవనంలో సర్వీస్ సెంటర్ ఏర్పాటు
- సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఏడీ కుమార్


మాట్లాడుతున్న అసిస్టెంట్ డైరెక్టర్ కుమార్

పుత్తూరు రూరల్: నేటి సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా చేనేత కార్మికులు నవీన నైపుణ్యం సాధించాలని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్ ఎల్ఎన్ కుమార్ సూచించారు. మంగళవారం పుత్తూరు రూరల్ మండలం గొల్లపల్లిలో చేనేత కళా కారుల ధ్రువీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నారాయణవనంలో చేనేత సౌకర్య సేవా సముదాయ భవన నిర్మాణం చేపడు తున్నట్లు తెలిపారు. ఈ సముదాయంలో చుట్టుప క్కల గ్రామాల్లో ఉన్న చేతన కార్మికులను గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం వస్తువుల తయారీ, అమ్మకాలను సైతం సెంటర్ ద్వారా జరుగుతాయని వివరించారు. అనంతరం గ్రామంలో సర్వే నిర్వహించి చేనేత కారి ్మకుల పేర్లను నమోదు చేశారు. కార్యక్రమంలో అడి షనల్ డైరెక్టర్ ఆర్.విజయకుమార్, డీఆర్‌డీఏ పీడీ ఏడీ జ్యోతి, అడిషనల్ పీడీ పి.ప్రభావతి, వైస్ ఎం పీపీ కె.మునస్వామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు దేవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమానికి చిరునామా సీఎం జగనన్న



సర్టిఫికెట్లు అందుకున్న వారితో రాయలసీమ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్‌కే సెల్వమణి

- రాయలసీమ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్‌కే సెల్వమణి

నగరి : ప్రజల ఇళ్ల ముంగిటకే సంక్షేమ పథకాలను అం దిస్తున్న ఘనత సీఎం జగనన్నదే, ఆయన సంక్షేమా నికి చిరునామాగా మారారని రాయలసీమ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్‌కే సెల్వమణి అన్నారు. మంగళవారం పుదుపేట నార్త్ సచివాలయ పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అర్హులైన 442 మందికి ఇంటిగ్రేటెడ్ కుల ధ్రువీకరణ పత్రాలు, 467 మందికి ఆదాయ ధ్రువీక రణ పత్రాలు, నలుగురికి హౌస్‌హోల్డ్ స్ప్లిటింగ్, 14 మందికి రేషన్ కార్డుల్లో అదనపు సభ్యుల నమోదు, ఒకరికి రేషన్‌కార్డులో పేరు తొలగింపు, నలుగురికి కొత్త రేషన్‌కార్డులు, ఇద్దరికి వివాహ సర్టిఫికెట్లు ఇలా 935 మందికి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుదుపేట నార్త్ సచివాలయ పరిధిలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల ద్వారా రూ.19 కోట్లు అందించడం జరిగింద న్నారు. నాలుగేళ్లుగా కనిపించని టీడీపీ నాయకులు నేడు రోడ్డుకో ఆఫీసు పెట్టి ప్రజలను మభ్యపెట్టడానికి చూస్తున్నారని ఆరోపించారు. కరోనా వికృత పరిస్థి తుల్లో, వరదలు వచ్చిన సమయంలో ఈ టీడీపీ నాయకులంతా ఎక్కడున్నారో ఒక్కమారు ఆలోచించా లన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పీజీ నీల మేఘం, వైస్‌చైర్మన్ బాలన్, కౌన్సిలర్లు మోహన్‌రాజ్, భూపాలన్, ఇంద్రయ్య, డీఈ నరేష్, హౌసింగ్ ఏఈ భాస్కర్, ఆస్పత్రి కమిటీ డైరెక్టర్ కృష్ణమూర్తి, కోఆప్షన్ సభ్యులు ఆనంద్‌కుమార్, ఎల్లప్పరెడ్డి, నాయకులు ఇళంగో, సలీం, సత్యరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పవర్‌లూమ్స్ అభివృద్ధికి సహకరించండి

పుత్తూరు రూరల్: పవర్‌లూమ్స్ కార్మికుల సంక్షేమా నికి సహకరించాలని రాయలసీమ పవర్‌లూమ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్కే సెల్వమణిని పుత్తూరు పవర్‌లూమ్స్ సంఘ నాయకులు కోరారు. మంగళవారం నగరిలోని ఆయన నివాసంలో కలిసిన పవర్‌లూమ్స్ సంఘ నాయకులు ఈనెల 27న గేటు పుత్తూరులో నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా పాల్గొనాలని ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా నాయకులు సెల్వమణిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పుత్తూరు సెంగుంధర్ మక్కల్ నల సంఘం నాయకులు జయచంద్రన్, తిరునావక్కరుసు, ఎంఎల్‌ఓ దిలీప్ మొదలి, సచివాలయ కన్వీనర్ ఏకాంబరం, కౌన్సి లర్ జానకిరామన్, నాయకులు లారీమోహన్, ఉమామ హేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.